నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02 4PM




హిందూ మత పండుగలలో మహాశివరాత్రి ప్రశస్తమైనది. ప్రతి ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు మహాశివరాత్రి వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉంది. హిందూ పురాణాల ప్రకారం దేవతలు లేదా దేవుళ్ళు అంటే స్వర్గ లోక నివాసులు, పరమ పవిత్రులు, పూజింపదగిన వారు. హిందూ గ్రంథాల్లో వారికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆదిదేవుడిగా, సర్వజ్ఞుడిగా, భోళాశంకరుడిగా, పరమశివునిగా కీర్తించబడే పరమాత్మయే పరమేశ్వరుడు. అందుకే మహాశివరాత్రికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

HAPPY MAHA SHIVRATRI

## మహా శివరాత్రి శుభాకాంక్షలు

### మహా శివరాత్రి నాడు దానం చేయండి



**నెయ్యి దానం**

నెయ్యితో శివుడికి పూజ చేసి, పేదలకు నెయ్యి దానం చేయడం వల్ల మీ సమస్యలు తీరిపోతాయి.



**పాలభిషేకం**

శివుడికి పాలభిషేకం చేస్తే సంతోషం, శ్రేయస్సు కలిగి మానసిక ప్రశాంతతను పొందుతారు.



**నల్ల నువ్వులు**

శివుడికి నైవేద్యంగా నల్లనువ్వులు సమర్పించడం వల్ల పూర్వీకులు సంతోషిస్తారు.



**వస్త్రదానం**

శివరాత్రి నాడు పేదలకు బట్టలు దానం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు తీరిపోతాయి.

# మహాశివరాత్రి వ్రత కథ

ఒకనాడు కైలాసపర్వత శిఖరముపై పార్వతీపరమేశ్వరులు సుఖాసీనులై ఉండగా పార్వతి శివునితో అన్ని వ్రతములలోను ఉత్తమమగు వ్రతమును భక్తి ముక్తి ప్రదాయకమైన దానిని తెలుపమని కోరెను. అప్పుడు శివుడు శివరాత్రి వ్రతమనుదాని విశేషాలను తెలియజేస్తాడు. దీనిని మాఘబహుళచతుర్దశి నాడు ఆచరించవలెనని, తెలిసికాని, తెలియకగాని ఒక్కమారు చేసినను యముని నుండి తప్పించుకొని ముక్తి పొందుదురని దాని దృష్టాంతముగా ఈ క్రింది కథను వినిపించెను.



ఒకప్పుడు ఒక పర్వతప్రాంతమున హింసావృత్తిగల వ్యాధుడొకడు వుండెను. అతడు ప్రతి ఉదయం అడవికి వేటకు వెళ్లి సాయంత్రం ఏదేని మృగమును చంపి తెచ్చుచు కుటుంబాన్ని పోషించేవాడు. కానీ ఒకనాటి ఉదయమున బయలుదేవి అడవియంతా తిరిగినా ఒక్క మృగము కూడా దొరకలేదు. చీకటిపడుతున్నా ఉత్తచేతులతో ఇంటికి వెళ్ళడానికి మనస్కరించక వెనుతిరిగెను. దారిలో అతనికొక తటాకము కనిపించెను. ఏవైనా మృగాలు నీరు త్రాగుట కోసం అచ్చటికి తప్పకుండా వస్తాయని వేచియుండి వాటిని చంపవచ్చునని ఆలోచించి దగ్గరనున్న ఒక చెట్టెక్కి తన చూపులకు అడ్డముగా నున్న ఆకులను, కాయలను విరిచి క్రింద పడవేయసాగెను. చలికి "శివ శివ" యని వణుకుచూ విల్లు ఎక్కిపెట్టి మృగాల కోసం వేచియుండెను.

మొదటిజామున ఒక పెంటిలేడి నీరు త్రాగుటకు అక్కడికి వచ్చెను. వ్యాధుడు దానిపై బాణము విడువబోగా లేడి భయపడక "వ్యాధుడా! నన్ను చంపకుము" అని మనుష్య వాక్కులతో ప్రార్థించెను. వ్యాధుడు ఆశ్చర్యపడి మనుష్యులవలె మాట్లాడు నీ సంగతి తెలుపుమని కోరెను. దానికి జింక "నేను పూర్వజన్మమున రంభయను అప్సరసను. హిరణ్యాక్షుడను రాక్షసరాజును ప్రేమించి శివుని పూజించుట మరచితిని. దానికి రుద్రుడు కోపించి కామాతురయైన నీవు, నీ ప్రియుడును జింకలుగా పన్నెండేళ్లు గడిపి ఒక వ్యాధుడు బాణముతో చంపనుండగా శాపవిముక్తులౌదురని సెలవిచ్చెను. నేను గర్భిణిని, అవధ్యను కనుక నన్ను వదలుము. మరొక పెంటిజింక ఇచటికి వచ్చును. అది బాగుగా బలిసినది, కావున దానిని చంపుము. లేనిచో నేను వసతికి వెళ్లి ప్రసవించి శిశువును బంధువుల కప్పగించి తిరిగి వస్తాను" అని అతన్ని వొప్పించి వెళ్ళెను.

రెండవజాము గడిచెను. మరొక పెంటిజింక కనిపించెను. వ్యాధుడు సంతోషించి విల్లెక్కుపెట్టి బాణము విడువబోగా అదిచూచిన జింక భయపడి మానవవాక్కులతో "ఓ వ్యాధుడా, నేను విరహముతో కృశించియున్నాను. నాలో మేదోమాంసములు లేవు. నేను మరణించినా నీ కుటుంబానికి సరిపోను. ఇక్కడికి అత్యంత స్థూలమైన మగజింక యొకటి రాగలదు. దానిని చంపుము, కానిచో నేనే తిరిగివత్తును" అనెను. వ్యాధుడు దానిని కూడా విడిచిపెట్టెను.

మూడవజాము వచ్చెను. వ్యాధుడు ఆకలితో జింక కోసం వేచియుండెను. అంతలో ఒక మగజింక అక్కడికి వచ్చెను. వింటితో బాణము విడువబోగా ఆ మృగము వ్యాధుని చూచి మొదటి రెండు పెంటి జింకలు తన ప్రియురాలుల్ని తానే చంపెనా అని ప్రశ్నించెను. అందుకు వ్యాధుడు ఆశ్చర్యపడి రెండు పెంటిజింకలు మరలివచ్చుటకు ప్రతిజ్ఞచేసి వెళ్ళినవి, నిన్ను నాకు ఆహారముగా పంపుతాయని చెప్పాయని అన్నాడు. ఆ మాట విని "నేను ఉదయాన్నే మీ ఇంటికి వచ్చెదను నా భార్య ఋతుమతి. ఆమెతో గడిపి బంధుమిత్రుల అనుజ్ఞపొంది మరలివత్తును అని ప్రమాణములు చేసి వెళ్ళెను.

ఇట్లు నాలుగు జాములు గడిచి సూర్యోదయ సమయంలో వ్యాధుడు జింకల కొరకు ఎదురుచూచుచుండెను. కొంతసేపటికి ఆ నాలుగు జింకలును వచ్చి నన్ను మొదట చంపుము, నన్నే మొదట చంపుమని అనుచు వ్యాధుని ఎదుట మోకరిల్లెను. అతడు మృగముల సత్యనిష్టకు ఆశ్చర్యపడెను. వానిని చంపుటకు అతని మనసు ఒప్పలేదు. తన హింసావృత్తిపై జుగుప్స కలిగెను. "ఓ మృగములారా! మీ నివాసములకు వెళ్ళుము.



శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం, వేములవాడ



ఛాయా సోమేశ్వరాలయం



కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం



త్రిలింగ సంఘమేశ్వర దేవాలయం



కీసరగుట్ట దేవాలయం



రామప్ప దేవాలయం



వేయి స్తంభాల గుడి



## మహా శివరాత్రి రోజున ఇలా చేయండి..

ఉదయాన్నే స్నానం చేసి, గుడికి వెళ్లి దేవుడిని దర్శనం చేసుకోండి. ఉపవాసం చేసేవారు పాలు, పండ్లు సాయంత్రం పూట ఆహారంగా తీసుకోండి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువ మాట్లాడండి. ఓం నమః శివాయ మంత్రాన్ని జపించండి. అనారోగ్యంతో ఉన్నవారు ఉపవాసానికి దూరంగా ఉండండి..

## పంచభూత లింగాలు



**ఆకాశలింగం**
చిదంబరం, తమిళనాడు



**పృథ్వి లింగం**
కంచి, తమిళనాడు



**జలలింగం**
జంబుకేశ్వరం, తమిళనాడు




**వాయులింగం**
శ్రీకాళహస్తి, ఆంధ్రప్రదేశ్



**అగ్నిలింగం**
అరుణాచలం, తమిళనాడు


## శివుడు ఇష్టమైన రోజు

భూమి యొక్క సృష్టి పూర్తి అయిన తరువాత, భక్తులు, ఆచారాలు పాటించేవారు, పార్వతి దేవి కృతజ్ఞతలుతో ఆయన సంతోష పెట్టేందుకు శివుడును కోరారు. అందుకు శివుడు జవాబుగా, అమావాస్య 14 రాత్రి, ఫాల్గున నెలలో కృష్ణ పక్షంలో, తన అభిమాన రోజు అని బదులిచ్చాడు. పార్వతి, ఆమె స్నేహితులకు ఈ పదాలు పునరావృతం చేసింది. వీరిలో నుండి ఆ పదం సృష్టి అంతా వ్యాపించింది. మహాశివ రాత్రి మహాత్మ్య వృత్తాంతం శివ పురాణములోని విద్యేశ్వర సంహితలో చెప్పబడింది. గంగా యమునా సంగమ స్థానమైన ప్రయాగలో (నేటి అలహాబాదు) ఋషులు సత్రయాగం చేస్తున్నసమయంలో రోమర్షణమహర్షి అని పేరు గాంచిన సూతమహర్షి అక్కడకు వస్తాడు. ఆలా వచ్చిన సూతమహర్షికి అ ఋషులు నమస్కరించి సర్వోత్తమమైన ఇతిహాస వృత్తాంతాన్ని చెప్పమనగా అతను తన గురువైన వేదవ్యాసుడు తనకు చెప్పిన గాథను వివరించడం ప్రారంభిస్తాడు. ఒకసారి పరాశర కుమారుడైన వ్యాస మహర్షి సరస్వతి నదీ తీరమున ధ్యానం చేస్తుంటాడు. ఆ సమయంలో సూర్యుని వలె ప్రకాశించే విమానంలో సనత్కుమారుడు వెళ్ళుతుంటాడు. దానిని గమనించిన వ్యాసుడు బ్రహ్మ కుమారుడైన సనత్కుమారునకు నమస్కరించి ముక్తిని ప్రసాదించే గాథను తెలుపుమంటాడు. అప్పుడు మందర పర్వతం మీద బ్రహ్మ కుమారుడైన సనత్ కుమారుడు తనకు, నందికేశ్వరునికి మధ్య జరిగిన సంవాదాన్ని వ్యాసునికి చెప్పగా, వ్యాసుడు సూతునికి చెప్పిన వృత్తాంతాన్ని సత్రయాగంలో ఋషులకు చెబుతాడు. సనత్కుమారుడు నందికేశ్వరుడిని శివుని సాకారమైన మూర్తిగా, నిరాకారుడైన లింగంగా పూజించడానికి సంబంధించిన వృత్తాంతాన్ని చెప్పమంటాడు. దానికి సమాధానంగా నందికేశ్వరుడు ఈ వృత్తాంతాన్ని చెబుతాడు.



## శివరాత్రి రోజు ఉపవాసం ఎలా ఉండాలి?

భక్తులు మహాశివరాత్రి ఉపవాసం రోజున తేలికపాటి శాకాహారం మాత్రమే తీసుకోవాలి. ఉపవాసం ఉన్నవారు పండుగ ముందు రోజు ఒక్కసారి మాత్రమే తినాలి. మరుసటి రోజు ఉదయం నుంచి తరువాతి రోజు ఉదయం వరకు ఉపవాసం ఉంటానని 'సంకల్పం' తీసుకోవాలి . మరుసటి రోజు సూర్యోదయం తర్వాత మాత్రమే ఉపవాసాన్ని విరమించాలి.



## వివాహం

దేవత పార్వతి, శివుడు వివాహం రోజు శివరాత్రిగా కూడా ఉంది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM




# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు, ఎందుకు, ఎలా మొదలైంది?

అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి మీరు వినే ఉంటారు. ఇప్పటికే మీ వాట్సాప్, ఫేస్‌బుక్‌లకు మెసేజ్‌లు కూడా వచ్చి ఉంటాయి. ఇంతకీ ఇది ఎప్పుడు? దేని కోసం? ఇది నిజంగా వేడుకలు చేసుకునే రోజా లేక నిరసనలు తెలిపే రోజా? అంతర్జాతీయ మహిళా దినోత్సవం లాగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం కూడా ఉందా? దాదాపు శతాబ్దానికి ముందు నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్చి 8వ తేదీని మహిళలకు ప్రత్యేక రోజుగా గుర్తిస్తున్నారు. ఎందుకో ఈ కథనంలో తెలుసుకోండి.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు ప్రారంభమైంది?

అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. దీనిని ఐక్యరాజ్య సమితి గుర్తించి, ఏటా నిర్వహిస్తోంది. దీని పుట్టుకకు బీజాలు 1908లో పడ్డాయి. తక్కువ పనిగంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు ప్రదర్శన చేశారు. ఈ మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలన్న ఆలోచన క్లారా జెట్కిన్ అనే ఒక మహిళది. కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 2011లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శతాబ్ది వేడుకలు కూడా జరిగాయి. సాంకేతికంగా చెప్పాలంటే.. ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. అయితే, 1975వ సంవత్సరంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది.









## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు?

మార్చి 8న. అయితే, దీనికి ఒక నిర్దిష్టమైన తేదీ ఉండాలని క్లారా జెట్కిన్ భావించలేదు.




## జీవితంలోని ప్రతి మహిళ అమూల్యమే

సృష్టికే అందం మహిళ. మనిషి చరిత్రకు మొదలు మహిళే. ఎంతటి చరిత్ర సృష్టించిన మొనగాడైనా ఒక స్త్రీకి కొడుకే. ఎంత మంది కొడుకులు ఉన్నా... కూతురు చూపించే ప్రేమే వేరు. తల్లిగా, భార్యగా, కూతురిగా, సోదరిగా... ఆమె చూపించే ప్రేమ ముందు ఎంత కష్టమైనా దూదిపింజలా ఎగిరిపోతుంది. మహిళ గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. ఆమె ఒక అందమైన కావ్యం లాంటిది. ఆమె కోసం ప్రతి ఏడాది వచ్చే దినోత్సవం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'. మార్చి 8న ప్రపంచమంతా ఈరోజును ఘనంగా నిర్వహించుకుంటుంది. మీ జీవితంలో మీ ఎదుగుదలకు కారణమైన ప్రతి స్త్రీకి ఈరోజున మీరు శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఉంది. మహిళా దినోత్సవం రోజున మీ కుటుంబంలోని, జీవితంలోని స్త్రీలకు ఇలా అందంగా తెలుగులోనే శుభాకాంక్షలు చెప్పండి. వీటిని వాట్సాప్ మెసేజుల రూపంలో పంపించండి. మీ వాట్సాప్ స్టేటస్ పెట్టుకోండి.అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మీ జీవితాన్ని అందంగా నిర్మించిన ప్రేమ మూర్తులకు తెలుగులోనే శుభాకాంక్షలు చెప్పండి. వారిపై మీకున్న ప్రేమను ఇలా విషెస్ రూపంలో తెలియజేయండి.



## మార్చి 8నే ఎందుకు జరుపుకోవాలి?

1917 యుద్ధ సమయంలో రష్యా మహిళలు "ఆహారం - శాంతి" డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. నాలుగు రోజుల తర్వాత అప్పటి రష్యా సామ్రాట్ నికోలస్ జా 2 సింహాసనాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడు తాత్కాలికంగా ఏర్పాటైన ప్రభుత్వం మహిళలకు ఓటు వేసే హక్కును మంజూరు చేసింది. మహిళలు ఈ సమ్మెకు దిగిన రోజు జూలియన్ క్యాలెండర్ ప్రకారం (అప్పట్లో రష్యాలో ఈ క్యాలెండర్‌నే అనుసరించేవాళ్లు) ఫిబ్రవరి 23 ఆదివారం. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం చూస్తే అది మార్చి 8వ తేదీ. అందుకే మార్చి 8వ తేదీన (ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాల్లో ఇప్పుడు అమలులో ఉన్నది గ్రెగోరియన్ క్యాలెండర్) అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటున్నారు.



## ప్రభాస్ పై దిశా తీసిన పిక్ వైరల్

ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా యూనివర్సల్ హీరో కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ అలాగే దిశా పటాని మరియు దీపికా పదుకోణ్ లు నటిస్తున్న భారీ చిత్రం “కల్కి 2898ఎడి” కోసం తెలిసిందే. మరి దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం శరవేగంగా కంప్లీట్ అవుతుంది. రీసెంట్ గానే ఇటలీకి చిత్ర యూనిట్ వెళ్లి ఓ సాంగ్ ని కూడా కంప్లీట్ చేశారు. అయితే ఈ సాంగ్ షూట్ అయ్యాక రిటర్న్ జర్నీలో ప్రభాస్ పై హీరోయిన్ దిశా పటాని తీసిన ఓ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రభాస్ ఇటు పక్క కూర్చుంటే అటు పక్క రో లో దిశా ప్రభాస్ ని తన ఫోన్ కెమెరాతో బంధించింది. మరి ఈ ఇద్దరిపై తీసిన పిక్ లో ఇద్దరూ ఒకరినొకరు చూసుకుంటూ హ్యాపీ స్మైల్ చూడవచ్చు. దీనితో ఈ పిక్ వైరల్ గా మారింది. ఇక ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా వైజయంతి మూవీస్ వారు నిర్మాణం వహిస్తుండగా ఈ మే 9న ఈ చిత్రం రిలీజ్ కి రాబోతుంది.




## “విక్రమార్కుడు 2” పై సాలిడ్ అప్డేట్.!

కొన్ని సినిమాలు ఈ హీరో కోసం మాత్రమే అన్నట్టుగా పుట్టేవి కాస్త అరుదుగానే అనిపిస్తాయి. ఆ హీరో చేసాక అతనిలోని ఇంటెన్సిటీ ఇతర భాషల్లో రీమేక్ చేసినప్పటికీ మరొకరు మ్యాచ్ చెయ్యలేని రేంజ్ లో ఖచ్చితంగా ప్రతి హీరోకి ఓ సినిమా ఉంటుంది. మరి అలాంటి చిత్రాల్లో మాస్ మహారాజ రవితేజ కెరీర్ లో మాసివ్ హిట్ చిత్రం “విక్రమార్కుడు” కూడా ఒకటి. దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళితో చేసిన ఈ చిత్రం తెలుగు ఇండస్ట్రీ లోనే ఓ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ లో ఒకటి. ఇక రవితేజ మాస్ ఇమేజ్ ని కూడా ఆకాశానికి తీసుకెళ్లిన ఈ చిత్రానికి తాను ప్రాణం పోసాడు. దీనితో ఫ్యాన్స్ లో కూడా ఈ సినిమాకి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. మరి ఇలాంటి చిత్రానికి పార్ట్ 2 అంటే కాస్త కష్టమైన పనే అని చెప్పాలి.




## “హను మాన్” ఓటిటి రిలీజ్ పై రెండు వెర్షన్స్?

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ హీరోగా అమృత అయ్యర్ హీరోయిన్ గా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ చిత్రం “హను మాన్”. మరి మన టాలీవుడ్ నుంచి మొదటి సూపర్ హీరో సినిమాగా రావడం దీనికి డివోషనల్ ఫ్యాక్టర్ చాలా ప్లస్ కావడం అయితే సినిమాని ఓ రేంజ్ లో నిలబెట్టింది. ఇక థియేటర్స్ లో వసూళ్లతో దుమ్ము లేపిన ఈ చిత్రం ఓటిటి రిలీజ్ కోసం చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే అనఫీషియల్ గా సినిమా రిలీజ్ డేట్ ఈ మార్చ్ 8 కే అని టాక్ ఉంది. అయితే ఇక్కడ ఆశ్చర్యకరంగా ఉన్న అంశం ఏమిటంటే హను మాన్ ఓటిటి పార్ట్నర్ జీ 5 నుంచి ఇంకా ఎలాంటి అఫీషియల్ క్లారిటీ రాలేదు. అయితే దీనిపై ఇపుడు రెండు వెర్షన్స్ వినిపిస్తున్నాయి. మాములుగా రేపు రిలీజ్ అంటే ఈపాటికే క్లారిటీ రావాల్సి ఉంది. కానీ ఇంకా ఎలాంటి అప్డేట్ లేకపోవడంతో సినిమా ఓటిటి రిలీజ్ వాయిదా పడిందా అనేది ఒక వెర్షన్ అయితే మరో పక్క హను మాన్ ఓటిటి రిలీజ్ ని సైలెంట్ గానే తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టుగా మరో వెర్షన్ వినిపిస్తుంది.

## నాని-వేణు యల్దండి మూవీ టైటిల్ ఫిక్స్!

నాచురల్ స్టార్ నాని ఇటీవల తన పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో OG దర్శకుడు సుజీత్‌తో తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు. అలాగే, అతని తదుపరి విడుదల, సరిపోదా శనివారం యొక్క గ్లింప్స్ వీడియో ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. గత కొన్ని నెలలుగా, దిల్ రాజు నిర్మించే చిత్రం కోసం నాని, బలగం దర్శకుడు వేణు యల్దండితో చర్చలు జరుపుతున్నాడు. నాని బర్త్ డే రోజున ఈ ప్రకటన వస్తుందని అందరూ ఊహించారు, కానీ అది జరగలేదు. ఈరోజు దిల్ రాజు స్వయంగా నాని, వేణు కలిసి ఎల్లమ్మ అనే సినిమా చేస్తున్నట్టు ప్రకటించారు. త్వరలోనే ప్రొడక్షన్ హౌస్ నుండి అధికారిక ప్రకటన వెలువడుతుందని దిల్ రాజు వెల్లడించారు. నేచురల్ స్టార్ అభిమానులకు ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి. దర్శకుడిగా వేణుకి ఇది రెండో సినిమా. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.






## “రానా నాయుడు” సీజన్ 2 పై ఇంట్రెస్టింగ్ అప్డేట్.!

మన టాలీవుడ్ మోస్ట్ లవబుల్ హీరోస్ విక్టరీ వెంకటేష్ మరియు దగ్గుబాటి వారసుడు రామా నాయుడు(రానా) లు మెయిన్ లీడ్ లో నటించిన ఫస్ట్ ఎవర్ ఓటిటి సిరీస్ “రానా నాయుడు” కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ సిరీస్ నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయ్యి సెన్సేషనల్ రెస్పాన్స్ ని అందుకుంది. మెయిన్ గా దగ్గుబాటి ఫ్యాన్స్ ఆశ్చర్యపోయేలా ఈ సిరీస్ కనిపించడంతో కాస్త నెగిటివ్ టాక్ కూడా అప్పుడు వచ్చింది. కానీ ఓవరాల్ గా ఓటిటి లో ఈ సిరీస్ హిట్ కావడంతో సీజన్ 2 పై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సీజన్ 2 పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇప్పుడు తెలుస్తుంది. దీని ప్రకారం ఈ సీజన్ ని మేకర్స్ ఈ మార్చ్ 25 నుంచి షూట్ స్టార్ట్ చేయనున్నట్టుగా సమాచారం. ఇక దీనిపై అధికారిక క్లారిటీ కూడా రానుంది అని టాక్. ఇక ఈ సిరీస్ ని సుపర్న్ వర్మ అలాగే అన్షుమన్ లు దర్శకత్వం వహించగా పాన్ ఇండియా భాషల్లో నెట్ ఫ్లిక్స్ లో ఈ సిరీస్ అందుబాటులో ఉంది.

## హాస్పిటల్ లో చేరిన అజిత్.. టెన్షన్‌లో ఫ్యాన్స్

తమిళ సినిమా నాట భారీ స్టార్డం స్టార్ హీరోస్ లో థలా అజిత్ కుమార్ కూడా ఒకరు. మరి అజిత్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం “విడా ముయార్చి” కోసం అభిమానులు కూడా చాలా ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు. అయితే అజిత్ హీరోగా ఇప్పుడుకి కూడా ఎన్నో రిస్కీ ఫీట్స్ చేస్తూనే వస్తున్నాడు. మరి ఈ క్రమంలో అజిత్ హాస్పిటల్ లో చేరాడు అనే వార్తలు ఫ్యాన్స్ లో కొంచెం టెన్షన్ తీసుకొచ్చాయి. అయితే దీనిపై అసలు క్లారిటీ తెలుస్తుంది. అజిత్ ఏమి అస్వస్థకు లోనయ్యో లేక తనకి గాయలయ్యో హాస్పిటల్ లో చేరలేదట. తాను కేవలం జెనరల్ చెకప్ కోసమే తమిళ నాట అపోలో హాస్పిటల్ లో జాయిన్ అయ్యాడని తెలుస్తుంది. ఈ చెకప్ కంప్లీట్ అయ్యాక మళ్ళీ తన సినిమా షూటింగ్ అజర్ బైజాన్ లో ప్లాన్ చేసిన షెడ్యూల్ లో జాయిన్ అవుతాడని కూడా కోలీవుడ్ వర్గాలు కన్ఫర్మ్ చేసాయి. దీనితో ఫ్యాన్స్ అయితే ఎలాంటి కంగారు పడాల్సిన పని లేదని చెప్పాలి.

